


# ఈ కథకే ముగింపువుంది!

పి.వి.ఆర్. శివకుమార్

"మాధవయ్యగారూ!" అంటూ పిలిచాడు సీట్లోకి వచ్చి కూర్చున్న శర్మ. లేచి వచ్చాడు మాధవయ్య. 'ఏమి'టన్నట్టు చూసి నిలబడ్డాడు.

"అయితే యిప్పుడేం చేద్దామంటారు?"

"నేనేం చెప్పనండీ?" నిర్లక్ష్యంగా అన్నాడు మాధవయ్య. "ఆ విషయం మీరు ఆలోచించాలి."

మనసు చివుక్కుమంది శర్మకి. తమాయించుకున్నాడు.

"అది ఎలాగూ తప్పదనుకోండి. కానీ, మీ అందరి సహకారం లేంకే నేనొక్కణ్ణీ ఏం చెయ్యగలను?"

"నే చెయ్యగలిగినంతా చేశాను. అన్ని చోట్లా వెతికాను. దొరకలేదు." మాధవయ్య మాటల్లో అదే నిర్లక్ష్యం ధ్వనించింది.

"దొరకలేదూ అంటే—ఏమవుతాయి చెప్పండి? మన ఆఫీసులోనే వుండితీరాలి కదా! కాస్త శ్రద్ధగా వెతికితే కనబడతాయి. పోనీ, ఎక్కడెక్కడ వెతకాలో చూపించండి. మళ్లా యిద్దరం కలిసి వెతుకుదాం" ఓర్పుగా అన్నాడు శర్మ.

"ఈ రూంలో తప్పించి, మరెక్కడా అవకాశంలేదు. అన్ని 'రాక్సూ' నేను వెతికాను. తాళాలు యివిగో! అటెండర్ని పిలిచి, మీరు స్వయంగా వెతికితే నాకేం అభ్యంతరం లేదు." తాళాలగుత్తి టేబుల్ మీద పడేస్తూ అన్నాడు మాధవయ్య.

శర్మలో సహనం చచ్చిపోయింది. ఐనా, తనలో మిగిలిన నిగ్రహాన్ని మాటల్లో ఒంపుతూ అన్నాడు—

"చూడండి మాధవయ్యగారూ! ఇది మనందరి ఆఫీసు. ఇక్కడ పనిచేస్తూ, జీతం తీసుకుంటుకున్నందుకు యీ ఆఫీసు బాగోగుల్లో మన అందరికీ సమానంగా భాగం వుంది— బాధ్యత వుంది. కేవలం ఆఫీసర్నయినంత మాత్రాన ఆ బాధ్యత నా ఒక్కడికే వుంటుందనీ, సబార్డినేట్స్ కాబట్టి మీరెవ్వరూ పట్టించుకోనక్కర్లేదనీ అనుకోవడం పొరపాటు. ఉద్యోగుల్ని హెచ్చుతగ్గులుగా చూడటం నా అభిమతం కాదు."

"ఇలాటి కబుర్లు నన్ను చెప్పమంటే కుర్చీలోంచి కదలకుండా నేనూ చెప్పగల్ను. ఎవరెన్ని చెప్పినా, గుమాస్తాగాడు ఆఫీసర్ అవుతాడని నేను నమ్మను. ఆఫీసర్గా మీకుండే హోదా, జీతమూ, ఎన్ని బాధ్యతలు పంచుకున్నా నాకొస్తాయా? రానప్పుడు సమానమయిన బాధ్యతలు ఎలా వుంటాయి? ఎందుకుండాలి? ఇలాటి కబుర్లు నాకెప్పుడూ చెప్పకండి. తలనెరిసినవాణ్ణి—నాకన్నీ తెల్సు. ఆ ఫైల్స్ సంగతి నాకు తెలియదని చెప్పాను. ఇంక నన్నడక్కండి. మీరేం చేయదల్చుకున్నారో, అది మీ యిష్టం."

విసురుగా అనేసి, అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు మాధవయ్య.

నిర్విణ్ణుడై కూర్చుండిపోయాడు శర్మ.

* * *

ఆ రోజు సాయంత్రంలోగా, మాధవయ్య గురించి చాలా విషయాలు తెలిశాయి— ప్రమోషన్‌మీద ట్రాన్స్‌ఫరై, క్రితం రోజే వచ్చి ఆ ఆఫీసులో ఛార్జ్ తీసుకున్న శర్మకి.

మేనేజర్‌గారు అతనికి అప్పగించిన 'రీకన్సిలేషన్ స్టేట్‌మెంట్ వర్క్' పూర్తి చెయ్యాలంటే, ఆ ఫైల్స్ కనబడటం అత్యవసరం. రెండుమూడేళ్ళ క్రిందటా ఫైల్స్ కనబడటంలేదని మాధవయ్య అంతకముందే ఆయనతో చెప్పేడుట!

"శర్మగారూ! ఇది ఫైనాన్షియల్ ఇయర్ ఆఖరినెల కాబట్టి, నెలాఖరిలోగా ఆ స్టేట్‌మెంట్ పూర్తిచేసి పంపాల్సివుంది. మీరెలాగూ కొత్తగా వచ్చారు కాబట్టి, ప్రస్తుతం ఆ పని చూడండి." అని, మాధవయ్యతో పరిచయం చేశాడు మేనేజర్ శర్మకి. అప్పుడే "మాధవయ్య అంత మంచివాడు కాడు. కాస్త మొండివాడు. అతడితో పని చేయించటం కొంచెం కష్టమే! కానీ, మీ డిపార్ట్‌మెంట్‌లో అతనే సీనియర్ మోస్ట్ కాబట్టి, అతని సహకారం చాలా అవసరం. కాస్త ఒడుపుగా టాకిల్ చెయ్యండి. నాకు తెల్సు, మీరు యువకులు కాబట్టి, మీకు ఓపిక వుంటుంది లెండి." అంటూ వివరించాడు.

"ఫర్వాలేదు సార్. ఐ కెన్ మానేజ్." అన్నాడు ధైర్యంగా శర్మ.

శర్మ డైరెక్ట్ రిక్రూట్మెంట్‌లో ఆఫీసర్ కేడర్లోనే జాయినయ్యాడు. యువకుడు, పనిలో చాకచక్యం, శ్రద్ధ వున్నవాడని చేరిన కొద్ది నెలల్లోనే పేరు తెచ్చుకున్నాడు.

ఆ పేరువల్లే, మొదటి ప్రమోషన్ అతి తక్కువ వ్యవధిలో సంపాదించి, ట్రాన్స్‌ఫరై యీ వూరు వచ్చాడు.

ఎవరిచేత ఎలా పని చేయించుకోవాలో అతనికి బాగా తెలుసని అతని కొలీగ్స్ అనుకుంటూవుంటారు. అతనికీ ఆ విశ్వాసం వుంది.

అందుకే మేనేజర్ మాధవయ్య గురించి అలా చెప్పినా, అంతగా కంగారు పడలేదు. కానీ మాధవయ్యని ముఖాముఖీ ఎదుర్కొన్నాక, అతను కాస్త జంకాడు!

మొదటి పరిచయంలోనే మాధవయ్య అంత దురుసుగా ప్రవర్తిస్తాడని అతను వూహించలేదు. ఊహించని వాస్తవం ఎదురయ్యాక, 'ఇంక అతని విషయం పూర్తిగా తెలుసుకోందే మాటలు పెంచుకోవటం అనవసరం' అనుకున్నాడు.

లంచ్‌కి శర్మని తన రూంలోకి ఆహ్వానించాడు మేనేజర్. అప్పుడే తెలిశాయి శర్మకి మాధవయ్యని గురించిన చాలా విషయాలు.

మాధవయ్య గత ముప్ఫయ్యేళ్ళుగా అదే బ్రాంచ్‌లో పని చేస్తున్నాడు. ప్రారంభంలో అటెండర్‌గా చేరినవాడు—స్వయంకృషితో మెట్రిక్ ప్యాసై గుమాస్తాగా మారి, తర్వాత నెమ్మదిగా గ్రాడ్యుయేషన్ గూడా చేశాడు. క్రమంగా గ్రేడ్ మారుతూవచ్చినా, ఈనాటికీ అతను హెడ్‌క్లర్క్ మాత్రమే కాగలిగాడు. ఆఫీసర్ కావాలన్న అతడి చిరకాల వాంఛ నెరవేరనేలేదు.

గత ఆరేళ్ళుగా ఆ బ్రాంచిలో ఆఫీసరు పోస్టు మూడుసార్లు ఖాళీఅయింది. ప్రతిసారీ వేరే ఏదో ఒక బ్రాంచినుంచి ప్రమోషన్‌మీద కొత్తవాళ్ళు వస్తున్నారుగానీ—మాధవయ్యకి ఆ ఛాన్సు రాలేదు.

ప్రతిసారీ ఆశాభంగం చెందిన మాధవయ్య ఇక లాభం లేదనుకున్నాక మొండితేలిపోయాడు. రెండుమూడేళ్ళుగా పనిలో నిర్లక్ష్యం పెరిగిపోయింది. ఇష్టంవచ్చినట్లు ప్రవర్తించటం, అదేమంటే 'ఎంతచేసినా యింతకన్నా వచ్చేదేముంది?' అనటం!

అతనితో విసిగిపోయిన ఆఫీసర్లు— అతణ్ణి వదిలేసి మిగతావాళ్ళతోనే తమ పని పూర్తిచేసుకోవటానికి అలవాటు పడ్డారు. అది అతడి వైఖరి మరింత మొండిదేలిపోవటానికే తోడ్పడింది.

"మరి మీరెలా నెగ్గుకొస్తారో!" అన్నాడాయన అన్నీ చెప్పి.

"నా ప్రయత్నం నే చేస్తానండి" అన్నాడు శర్మ.

"కానియ్యండి. వీలయినంతవరకూ చూడండి. లేదా, అతని ఖర్మ. ఇలాటివాళ్ళకిహ వేరే ముగింపేమీ లేదు. ఇలా మొండిగా మిగిలిపోవటమే రిటైరయ్యేదాకా!" అన్నాడు మేనేజర్.

శర్మ అక్కణ్ణుంచి లేచి వచ్చేశాడు.

ఆ రాత్రల్లా ఆలోచిస్తూనేవున్నాడు మాధవయ్యనెలా టాకిల్ చెయ్యాలా? అని.

'ఇంతవరకూ తన కొద్దిపాటి సర్వీసులోనే అయినా, చాలామంది మొండిఘటాల్నే ఎదుర్కొన్నాడు. వాళ్ళచేత పనీ చేయించాడు. కానీ వాళ్ళంతా చాటునా, మాటునా పని ఎగ్గొట్టి తిరిగేవాళ్ళేగానీ, ఎదుటపడి, నిలదీసి, 'నేనెందుకు పని చెయ్యాలి?' అనడిగినవాళ్ళు కారు.

ముఖ్యంగా, 'ఉద్యోగులందరూ సమానమే' అనగానే, ఛాతీ విరుచుకు, పొంగిపోయినవాళ్ళే తప్ప, 'సమానం ఎలా ఔతాము? సమానంగా ఎందుకు పని చెయ్యాలి?' అనడిగినవాళ్ళు లేరు.

అందుకే శర్మకి మాధవయ్య ఒక ప్రశ్నార్థకమై నిలిచాడు.

* * *

మర్నాడు అటెండరూ, మరో క్లర్కూ సహాయపడగా, శర్మ ఆఫీస్‌లో రాక్స్ అన్నీ స్వయంగా వెదికాడు.

సుమారు నాలుగేళ్ళ క్రిందటి ఫైల్సున్న పాత రాక్‌లో వెనకగా దొరికాయి కావలసిన ఫైల్స్!

అప్పటివరకూ చిటపటలాడుతూ కూర్చున్న మాధవయ్య ఫైల్స్ దొరకగానే, తేలుకుట్టిన దొంగలా అయిపోయాడు.

'నాకేం తెల్సు — అవి అక్కడుంటాయనీ! ఎవరు తీసినప్పుడు మిస్‌ప్లేస్ చేశారో! నేను మాత్రం ఆ ఫైల్స్ వుండవల్సిన రాక్స్‌లో వెతికాను. కనబడలేదు. మిగతావన్నీ వెతకటం నాకేమవసరం!' అందామనుకున్నాడు శర్మ తననేమైనా అంటే!

అతడి వూహకి విరుద్ధంగా, శర్మ అతణ్ణేమీ ప్రశ్నించలేదు. ఆ ఫైల్స్ తన టేబిల్ మీద పెట్టుకుని స్వయంగా పని చూసుకోసాగాడు.

మాధవయ్య మనసు ఒక్కక్షణం చివుక్కుమంది. మరునిమిషంలోనే సర్దుకుపోయాడు.

"హుఁ. లేకపోతే, తనచేత పని చేయించటం వీడి తరమా? సోషలిజం కబుర్లు చెప్పబోయాడు — అందర్నూ సమానమంటూ! అలాటి మాటల్తో తనని కూడా బోల్తాకొట్టిదామనుకున్నాడు!"

అనుకున్నాడు తనలోనే కసిగా.

* * *

[illegible] వారం రోజుల్లో [illegible] స్టేట్‌మెంట్ తయారయింది. ఈ వారం రోజులుగానూ మాధవయ్య సహాయం [illegible]యినా, అతడిని ఓ కంట గమనిస్తూనేవున్నాడు శర్మ. అతడిని [illegible]

లొంగదీసుకోవటానికి సమ యంకోసం ఎదురు చూస్తున్నాడు.

అతడు ఎదురుచూస్తున అవకాశం ఆ రోజు లభించింది. ఆ రోజు మాధవయ్య ఆఫీసుకి రాలేదు. ఆరోగ్యం బాగుండలేదని, శలవుకోసం రాసి పంపాడు.

"ఆయనెప్పుడూ యిం సార్! అను కున్నప్పుడల్లా 'సిక్' వేస్తూవుంటాడు" అన్నాడు ఆ లెటర్ యిస్తూ అతని కొలీగ్.

అటువంటి కామెంట్స్ వినడం యిష్టం లేనట్టు శర్మ ముఖం చిట్లిం చగానే, ముఖం ముడుచుకు వెళ్ళిపోయాడు.

'నిజమేనా అతడన్నదీ? ఊరికే శలవు కోసం అబద్ధమాడుతున్నాడా మాధవయ్య?'

ఇదే అవకాశంగా మాధవయ్యని గురించి మరికొంత తెలుసుకోవటం తనకి ఉపయోగ పడొచ్చనిపించింది శర్మకి. ఆఫీస్ రికార్డ్స్‌లో చూసి, మాధవయ్య అడ్రస్ నోట్ చేసుకున్నాడు.

'సబార్డినేట్స్ సక్రమంగా పని చేసేలా చూడటం తన కర్తవ్యం. వాళ్ళు పనిచెయ్యకుండా, తలాయించుకుతిరిగే పక్షంలో అది తన అసమర్థతే అవుతుంది. అది తను సహించలేడు. కర్తవ్యం నిర్వహించటానికి ఎలాటి శ్రమనైనా తీసుకుని, ఏ పద్ధతినైనా అవలంబించటానికి తను సిద్ధమే!' అనుకున్నాడు.

* * *

గుమ్మంముందు స్కూటర్ ఆగిన చప్పుడు విని ఆశ్చర్యపోయాడు మాధవయ్య.


'తన యింటికే కాదు — తమ వీధికే స్కూటరొచ్చే అవకాశం లేదు! ఎవరొచ్చారబ్బా!' అనుకుంటూ, "రాధా!" అని కేకేశాడు. "ఎవరో వచ్చినట్టున్నారు-చూడు."

అంతలోనే తలుపులు కొట్టిన చప్పుడవటంతో వెళ్ళి తలుపు తెరిచి, కొత్త మనిషిని చూసి రెండడుగులు వెనక్కి వేసింది ఆమె.

"ఎవరే" అంటూ బయటకు చూసిన మాధవయ్య శర్మని చూసి ఉలిక్కిపడ్డాడు.

"మీరా?" అన్నాడు ఆశ్చర్యంగా మంచం మీంచి లేవబోతూ.

"లేవకండి. పడుకోండి." అంటూ ముందుకి వచ్చాడు శర్మ. "పొద్దున మీ లీవ్ లెటర్ చూశాను. ఎలాగున్నారో చూసిపోదామని వచ్చాను. ఎలాగుంది మీకు?"



ఆ పరామర్శకి మాధవయ్య పొంగిపోలేదు.

"నిజంగా జ్వరం వచ్చిందో, లేదో పరీక్షిద్దామని వచ్చారు కదూ?" అన్నాడు సూటిగా.

షాక్ తిన్నాడు శర్మ. "నో....నో.... మీరలా అనటం అన్యాయం. నేనందుకు రాలేదు...."

"నాకు తెలుసు సార్! లేకపోతే, నామీద అభిమానం పొంగిపోయి...."

"చూడండి మాధవయ్యగారూ...." కఠినంగా అన్నాడు శర్మ, "మనిషికి యీ ఇన్ఫీరియారిటీ చాలా ప్రమాదకరం! మిమ్మల్ని మీరు తక్కువగా అంచనా వేసుకుని, ఇతరులందరూ కూడా అలాగే చూస్తున్నారని ఎందుకు భావిస్తారు?

ఒక ఆఫీసర్‌గా కాక, తోటి వుద్యోగిగా మీ యోగక్షేమాలు విచారించటానికి నేనిలా రావటం తప్పా?"

అతని మాటలతో కొద్దిగా తగ్గాడు మాధవయ్య.

"తప్పు అని కాదుగానీ...."

"మరేమిటి? ఇదే మీ తోటి క్లర్క్ ఎవరన్నా వస్తే, ఇలాగే ప్రవర్తించేవారా? పై వుద్యోగి అంటే భయమో, ద్వేషమో తప్ప అభిమానం వుండకూడదా?"

ఆ మాటలకి, ఆ ముఖంలో కనిపించిన సిన్సియారిటీకి కరిగాడు మాధవయ్య. "క్షమించండి" అన్నాడు.

"ఫర్వాలేదు. నన్నర్థం చేసుకోండి చాలు. ఇంతకీ ఎప్పట్నుంచి జ్వరం?"

"నిన్నరాత్రి నించీ! అసలీ మధ్య నా ఆరోగ్యం అంత బాగుండట్లేదు. అయినా అశ్రద్ధగా తిరుగుతున్నాను."

"బాగా వుందా జ్వరం?" అంటూ నుదుటి మీద చెయ్యివేసిన శర్మ చటుక్కున చెయ్యి తీసేశాడు. "అబ్బా! చాలా వేడిగా వుందే. డాక్టర్ దగ్గరకు వెళ్ళారా?"

"డాక్టరా?...." శుష్కంగా నవ్వాడు మాధవయ్య. "ఈమాత్రం జ్వరానికి డాక్టరెందుకండీ? అదే తగ్గిపోతుంది."

చటుక్కున లేచాడు శర్మ.

"ఇప్పుడే వస్తాను" అంటూ మాధవయ్య పిలుస్తున్నా వినిపించుకోకుండా బయటికి నడిచాడు. దగ్గర్లో వున్న షాపునుంచి ఫోన్ చేసి, తనకి కొత్తగా పరిచయమయిన ఓ డాక్టర్‌కి అడ్రసు చెప్పి, తిరిగి వచ్చాడు.

"మీరు చాలా శ్రమ తీసుకుంటున్నారు" అన్నాడు మాధవయ్య.

"అలా అనకండి. ఆరోగ్యం బాగుండనప్పుడు అశ్రద్ధ పనికిరాదు. సహోద్యోగులయినప్పుడు సహాయపడటం శ్రమకాదు. ఏమో, యీ వూళ్ళో వంటరిగాడిని నేను. రేప్పొద్దున నాకేదన్నా అయితే, మీలాటివాళ్ళే సహాయపడాల్సిరాదూ?" నవ్వుతూ అన్నాడు శర్మ.

ఇంతలో ఏడేళ్ళ పిల్ల లోపల్నుంచి కాఫీ కప్పుతో వచ్చింది. కప్పు అందుకుంటూ అడిగాడు శర్మ. "మీ అమ్మాయా?"

విరాగిలా నవ్వాడు మాధవయ్య. "నాకింత చిన్న కూతురొక్కతే తక్కువ!....ఇది నా మనవరాలు."

"ఐసీ" అన్నాడు శర్మ—యింకేమనాలో తెలియక. ఇందులో అంతగా నవ్వాల్సిం

దేమిటో అతని కర్థంకాలేదు.

"అయితే మాత్రం నవ్వటం ఎందుకూ? అనుకుంటున్నారు కదూ!" అన్నాడు మాధవయ్య. ఆశ్చర్యపడ్డాడు శర్మ, తననుకొంటున్నదే అతను అడిగినందుకు.

"అవును సార్! నిజానికి నవ్వటం కాదు- ఏడవాలి. ఏడ్చే ధైర్యంలేక నవ్వుతున్నాను." క్షణం ఆగి, మళ్ళా అన్నాడు, "పట్టినే మనవరాలైతే ఏడవక్కర్లేదు. కానీ దాని తండ్రి... నా పెద్దకొడుకు....ముసలి వయసులో నన్ను ఆదుకోవాల్సిన వాడు...తన సంసారాన్ని కూడా నన్నే భరించమంటూ నాకు దూరమై పోయినందుకు ఏడవాలి!

పాతికేళ్ళకే పసుపు,కుంకుమా కోల్పోయి, వీధిమొహం చూడలేక యింట్లో కూర్చుని కుమిలిపోయే కోడలి ముఖం చూడలేక ఏడవాలి!

ఇవన్నీ భరించటం ఇష్టంలేక, తన సుఖం తాను చూసుకు వేరుపడి వెళ్ళిపోయిన రెండో వాడి స్వార్థం తల్చుకు ఏడవాలి! మా అందరి పాలిట పడి, తన సుఖాన్ని మర్చిపోయి, మా అందరికీ చాకిరీ చేస్తూ బతికేస్తున్న, తల్లిలేని ఒక్కగా నొక్క కూతురికీ పెళ్ళి చెయ్యలేకపోతున్నందుకు ఏడవాలి!

ఇన్ని ఏడుపుల్నీ ఒక్క నవ్వుతో సరిపెడుతున్నాను. అంతే!" శర్మ విభ్రాంతంగా కూర్చుండిపోయాడు—మాధవయ్య కళ్ళలో లీలగా మెదిలిన తడిని చూస్తూ.

'మొండివాడిగా కనబడే మాధవయ్య యింత మెతకవాడా!

అందరిచేతా చీదరించుకోబడుతున్న మాధవయ్య ఇంత సానుభూతికి అర్హుడా?

అందర్నీ ఎదిరిస్తూ తిరిగే ఇతడి వెనక యింతటి విషాదగాధా, మనసులో యింత అగ్ని వున్నాయా? ఎన్ని కన్నీళ్ళు మాత్రం ఆ అగ్నిని ఆర్పగలుగుతాయి? అందుకే బండబారి పోయాడేమో!'

అతనంటే అంతవరకూ వున్న అభిప్రాయం ఒక్కసారిగా మారిపోయింది శర్మకి.


"మాట్లాడండిసార్! అలా కూర్చుండిపోయారే? నా సొదతో మిమ్మల్ని విసిగించానా!" కదిలించాడు మాధవయ్య.

"ఛ .... ఛ ....విసిగించటటమా! ఇన్ని బాధల్ని మీరెలా భరిస్తున్నారా అని ఆలోచిస్తున్నాను."

"బాధలు ఇచ్చినవాడే, భరించే మనసూ ఇస్తాడు సార్! ఇవ్వనినాడు, గుండె దానంతటదే ఆగిపోతుంది—బాధల ఒత్తిడికి తట్టుకోలేక!" వేదాంతిలా నవ్వాడు మాధవయ్య.

"ఆఫీసులో మిమ్మల్ని చూస్తే యిన్ని కష్టాలు పడుతున్న వ్యక్తి అని ఎవ్వరూ అనుకోరేమో!" శర్మ మాటలకి అదే నవ్వుతో జవాబిచ్చాడు, "అవును సార్! మీరు నిన్నగాక మొన్న వచ్చారు. నాకు జరుగుతున్న అన్యాయం మీకు తెలియదు. చిన్నతనంనించీ అనేక కష్టాలు పడుతూ వచ్చాను నేను. మా నాన్న మంత్రాలు చెప్పుకు బతికేవాడు. నేను వాటిమీద శ్రద్ధ లేక, చదువుకుంటానని గొడవ చేశాను. పిస్తుపారం చదువుతుండగా నాన్నపోయారు. ఎవరో తెలిసినవాళ్ళ సాయంతో మన ఆఫీ


అభిమానులందరికీ దీపావళి శుభాకాంక్షలు!




మేము నిర్వహించు "జ్యుయలరీ సేవింగ్స్ స్కీమ్"లో చేరండి! లాభపడండి!

సులో ప్యూన్‌గా చేరాను. చేరటం :ప్యూన్ గానే చేరినా, వెధవబుద్ధి, ఎప్పుడ • పై మెట్టునే కూర్చుని ఆలోచించేది. ఏనాటిః యినా అక్కడే ఆఫీసరై, అవాళ తుడు స్తున్న కుర్చీలోనే దర్జాగా కూర్చోగలగాలనిపి చేది. అప్పట్నుంచీ శ్రమపడి, గుమాస్తానయ్యాను. సర్వీసు లెక్కల ప్రకారం గ్రేడ్స్ మా ఎతూ వచ్చాను. గత ఆరేళ్ళగా చివరి గ్రేడ్ లోనే నిలబడిపోయాను.

ఏ ఏటి కా ఏడు ప్రమోష నొస్త ందని ఎదురుచూస్తున్నాను. ప్రమోషన్ ర లేదు. పెద్దబ్బాయి పోయి—కోడలు వచ్చే ంది। బాధ్యత పెరిగింది. అంతవరకూ కలి సున్న రెండోవాడు కోరి ట్రాన్స్‌ఫర్ తెచ్చుకు వెళ్ళి పోయాడు। ఇంట్లో పరిస్థితి యిలా వుం ).

ఆఫీసులో పరిస్థితి అలా వుంది।

ఎంత కష్టపడి పని చేసినా నన్ను తి క్కే కారు. అగ్రవర్ణస్థుణ్ణి కావటమే ‌న్ను అధముణ్ణి చేసింది. నా కన్న ఎంతో వెనక చేరారు జూనియర్లు. అప్పుడే ప్రమో షన్లు తీసుకు వేరే బ్రాంచిలకి వెళ్ళిపోయారు నే నెందులో ముందున్నానో నాకు తెలి యదు. నాదే వర్ణమో కూడా నే నెప్పుడో మర్చి పోయాను। ఎప్పుడన్నా, చిలుం పట్టి ోయి గూట్లో పడున్న మా నాన్న వాడుకున్న రాగి చెంబు కనబడి "నన్ను పార్ట్ టైమ్‌గా న్నా వాడుకోరాదూ, యిన్ని కష్టాలు పడకపో తే?" అన్నప్పుడు తప్ప, గుర్తుకూడా రాదు నా కుల మేమిటో।

అయినా సరే, ప్రభుత్వ సహాయానికి నేను అనర్హుణ్ణి। ఎంతపని చేసినా, శక్తి ంతా ధారపోసినా ప్రయోజనం లేక పోయింది

మిమ్మల్ని చూసి అసూయపడుతున్నా నను కోకండి సార్। నా బాధ చెప్పుకుంట న్నా నంతే।

మీ అంత కుర్రాళ్ళు మా రెండో వాడి వయసువాళ్ళు నాకు ఆఫీసర్లై వచ్చి గ మా యిస్తుంటే, అర్హతవుండీ, ఆదర లేక పడున్న నాకు బాధ గలగటంలో, ఏ మయ తిరగటంలో న్యాయం లేదంటారా?"

ఏం మాట్లాడాలో తోచలేదు శర్మకి. మాధవయ్య కొనసాగించాడు, "రెండో ాడు వెళ్ళిపోయి నప్పట్నుంచీ, డబ్బుకోసం నానా పాట్లూ పడాల్సి వస్తోంది. నాకు రావ ్సిన ప్రమోషన్ వస్తే, వందరూపాయల పైన జీతం పెరుగుతుంది. ప్రతి ఏడూ య ంక్రి




మెంటూ పెరుగుతుంది। ఎందుకోసం నే నీ డబ్బు కోరుకుంటున్నాను? నా జల్సాల కోసమా? నా దుబారా, సౌఖ్యాలకోసమా?

ఎలాగో అలా, కూతురికి పెళ్ళయిందనిపిం చేస్తే మళ్ళీ మనవరాలి బాగోగులు చూ కో వచ్చుననే కదా!

ఆ దేవుడికీ యీ మనుషులకీ కూడా నా మీద దయలేదు బాబూ!

'ఇన్నేళ్ళు వచ్చినా ఈ ముసలాడికి ఇన్ని తాపత్రయా లెందుకూ?' అని ఒక్కమాటతో తీసి పారేస్తారు!

నా వెనక వున్న కష్టాలూ, బాధ్యతలూ వాళ్ళకి కనిపించవు మరి!"

కారు చప్పుడుకి, మాటలు ఆపేశాడు మాధవయ్య. శర్మ వీధిలోకి వెళ్ళి, డాక్టర్ని లోపలకు తీసుకు వచ్చాడు. మాధవయ్యని పరీక్షించి, మందులు రాసిచ్చి వెళ్ళిపోయా డాయన.

"మీ ఋణం తీర్చుకోలేను సార్" అంటున్న మాధవయ్యని వారించి, ఎదురింటి కుర్రాడి ద్వారా మందులు తెప్పిచ్చి శ్రద్ధగా వాడమని, బయటికి వచ్చేశాడు శర్మ.

* * *

ఆ రాత్రంతా నిద్రలేదు శర్మకి. ఆలోచన లన్నీ మాధవయ్య చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.

ఎంత దయనీయమైన స్థితి. ఇంటిదగ్గరా శాంతిలేదు. ఆఫీసులోనూ సుఖం లేదు! ఎలా బతుకుతాడు ఏ మనిషయినా యిన్ని బాధలతో!

ఎలాగయినా అతడికి నచ్చచెప్పి, ఇంప్రెస్ చేసి, లొంగదీసుకోవాలని వెళ్ళాడు తను! ఏమయింది?

ఇన్ని తెలిశాక, యింకా అతడిని "నీకు ప్రమోషన్ రాకపోయినా, అన్యాయం జరుగు తున్నా, నీ విద్యుక్త ధర్మం నువ్వు నెర వేర్చు! కష్టపడి పనిచెయ్యి" అని అనగలడా తను?

అతని పై అధికారులంతా తమ తమ విద్యుక్త ధర్మాలు సక్రమంగా నెరవేరిస్తే, అతనికీపాటికి ప్రమోషన్ రాకపోయేదా? మరి, ఎవరూ లక్ష్యపెట్టని ధర్మాల్ని అతను మాత్రం ఎందుకాచరించాలి?

ఇప్పుడు పై అధికారులపట్ల అతని ప్రవ ర్తన అలా మారిపోయిందంటే ఇందులో నిర్లక్ష్యం ఎవరిది? నేరం ఎవరిది?

అతని మొండితనానికి ముగింపు కేసుకో్కా వాలనీ, అతని చేత ఏదో ఒక విధాన తప చేయించుకునే మార్గం కనిపెట్టాలనీ అది తన కర్తవ్యమనీ అనుకుని వాళ్ళ ఇంటికి వెళ్లాడు. నిజా నిజాల్ని గమనించాడు.

మరి యిప్పుడు తన కర్తవ్యం ఏమిటి?

అతడిని ఇంకా అరగదీస్తూ, పనిచేయించు కోక తప్పదా?'

ఆలోచన్లోనే నిద్ర పట్టింది శర్మకి.

* * *

మర్నాడు ఆఫీసుకి వెళ్తూనే, పర్సనల్ ఫైల్స్ తిరగేయించి మాధవయ్య ఫైలు స్టడీ చేశాడు శర్మ. పర్సనల్ మేనేజర్‌తో పావు గంట వాదించిన తరవాత, తన డిపార్ట్‌మెం టుకి తిరిగి వచ్చాడు.

సీట్లో కూర్చుంటూనే మొదటి పనిగా మాధవయ్య ప్రమోషన్ కోసం ప్రపోజల్ పుటప్ చేసి, సంతకానికై మేనేజర్‌కి పంపిన శర్మకి, తన కర్తవ్యం తను సక్రమంగా నెర వేరుస్తున్నాననే భావన మనసులో మెదిలి పూర్తి సంతృప్తి నిచ్చింది.

